

అన్నింటిని మించిన నేరం, అన్యాయంతోనూ, అక్రమంతోనూ రాజీ పడటమే.

- సుభాష్ చంద్రబోస్


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 36 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 28-03-2021 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## తిరుపతి ఉప ఎన్నికల్లో జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి శ్రీమతి రత్నప్రభ పేరు ఖరారు



న్యూస్ ( జనస్వరం ) : తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికలో బీజేపీ- జనసేన ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి రత్నప్రభ గారు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారిని కలిశారు. శ్రీమతి రత్నప్రభ గారికి ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలతో తిరుపతి ఉప ఎన్నికల క్రమంలో చర్చించారు. సుమారు గంటపాటు సాగిన ఈ సమావేశంలో ఇరు పార్టీలు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సమావేశంలో జనసేన పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి పురందేశ్వరి గారు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు, బిజెపి రాష్ట్ర వ్యవహారాల కో ఇంచార్జ్ శ్రీ సునీల్ దేవధర్ గారు, బిజెపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ ఎన్.మధుకర్ గారు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు నిర్వాసితులను పునరావాసం కల్పించాకే తరలించాలి - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...



న్యూస్ ( జనస్వరం ) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడిలాంటి పోలవరం ప్రాజెక్ట్ కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారిపట్ల ప్రతి ఒక్కరం కృతజ్ఞత భావం కలిగి ఉండాలి. పాలకులు ఈ విషయాన్ని విస్మరించి పోలవరం ముంపు ప్రాంతవాసుల పట్ల అనుసరిస్తున్న వైఖరి బాధ కలిగిస్తుంది. పోలవరం ముంపు ప్రాంత పరిధిలో ఉన్న తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలంలో అధికార యంత్రాంగం అనుసరించిన దుందుడుకు విధానాలు... జేసీబీలతో ఇళ్లను కూల్చి వేసి, ప్రజలు నివసిస్తూ ఉండగానే విద్యుత్ సరఫరా, ఇతర సదుపాయాలు నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

పుట్టిపెరిగిన ఊళ్లను, ఉన్న ఇంటినీ, జీవనోపాధినీ, సాగు భూమిని వదిలి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్న గిరిజనులపై ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించడం కచ్చితంగా మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుంది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అధ్వర్యంలో జనసేన బృందం ఆ ప్రాంతాల్లో పర్యటించి నిర్వాసితులతో మాట్లాడి అక్కడి పరిస్థితిని తెలుసుకొంది. అక్కడి ప్రజల బాధలను నాతో చర్చించారు. దేవీపట్నం మండలంలోని సీతారం గ్రామంలో ప్రజలకు పునరావాసం కల్పించకుండానే ఇళ్లను ఖాళీ చేయించేందుకు జేసీబీలతో ( మిగతా 3 లో )

## తెలంగాణ తుంగతుర్తిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



తెలంగాణ ( జనస్వరం ) : నవ తెలంగాణ తుంగతుర్తి జనసేన పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బడుగు బలహీన వర్గాల పేదవాడికి న్యాయం చేయాలని జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ మేరకు ప్రతి పౌరుడు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని కోరారు నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. ప్రతి జనసేన సైనికులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ సిద్ధాంతాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజల్లోకి జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంపెల్లి వెంకట్ జిల్లా కార్యదర్శి మార్గం జితేందర్, ఉపాధ్యక్షులు అందే శ్రీను, చింతల నాగార్జున, మచ్చ కిరణ్, కార్యవర్గ సభ్యులు చందు నాయక్, తోట నవీన్, అశోక్, మహేష్, పూర్ణచందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితులకు నిత్యావసర సరుకులు అందించిన జనసేన నాయకులు



విజయనగరం ( జనస్వరం ) : శృంగవరపుకోట మండలం సంతగౌరమ్మ పేట గ్రామంలో అగ్నిప్రమాదం జరిగి పూరి గుడిసెలు దగ్ధమై నష్టపోయిన నిరుపేద బాధితులకు చేయుతగా సత్యసాయి భవన నిర్మాణాల అధినేత వబ్బిన సత్తిబాబు గారు తనవంతు సాయంగా నిత్యావసర సరుకులు, వంటసామగ్రి అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎప్పుడు కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. మాట్లాడుతూ అలాగే ప్రతీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేసారు. నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ ముందు ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు దొగ్గ రమణ, చంటి కొత్తవలస జనసేన ఎంపీటీసీ అభ్యర్థి నక్కరాజు సతీష్, విశాఖ పార్లమెంటరీ ఎక్జిక్యూటివ్ మెంబెర్ మల్లువలస శ్రీను, రాజు మారే, రొంగలి ఎర్నిబాబు పాల్గొని బాధితులకు తమవంతుగా దుస్తులు ఇవ్వడం జరిగింది.

## కాలువ పూడిక తీయించాలని జలదీక్ష చేసిన జనసేన నాయకులు



పశ్చిమ గోదావరి ( జనస్వరం ) : కివీడు మండలంలోని చినకాపవరం గ్రామంలో గత 10 సంవత్సరాలు నుంచి పంట బోదెలలో డ్రైనేజ్ పూడిక తీయలేదని అధికారులకు వివరించినా, వినతిపత్రాలు అందజేసిన వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదని, ఈ సంవత్సరం రైతులకి వరద ముంపుకు గురి కావడం జరిగి తీవ్రంగా నష్టపోయారు. కాబట్టి సర్వే చేసి, పూడికలు తీసి రైతులు ముంపుకు గురికాకుండ చూసుకోవాలి అని కోళ్లపర్రు వంతెన దగ్గర చినకాపవరం బోదెలో జలదీక్ష చేయడం జరిగింది. అలాగే ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని, ప్రజల అవసరాలను గుర్తించి సమస్యలు తీర్చట్లేదాని ఆవేదన వ్యక్తం చేశారు. వీలయినంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించకపోతే మేము మా ఉద్యమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గవర అనిల్, గవర లక్ష్మి కారెంపూడి సుమంత్ తదితర జనసేన నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటకలో జనసేన నాయకులు బి.జి నాగేంద్ర ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



కర్నాటక ( జనస్వరం ) : కర్నాటకలో జనసేన నాయకులు, అఖిల కర్ణాటక రాజ్య మెగా అధ్యక్షులు బి.జి నాగేంద్ర ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పొరుగు రాష్ట్రం అయిన కర్నాటకలో కూడా జనసేన పార్టీ భావజాలాలను, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను అర్థం చేసుకొని ప్రజలకు చేరువ అవుతూ, జనసేవ కార్యక్రమాలు అందించడం గొప్ప విశేషం. రాష్ట్రం వేరైనా జనసేన పార్టీ సిద్ధాంతాలు అంటే మక్కువ పెంచుకొని జనసేన పార్టీ తరుపున అనునిత్యం ఏదో కార్యక్రమం చేస్తూనే ఉన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో కర్ణాటక జనసైనికులు పాల్గొని రక్తదానం ఇవ్వడం జరిగింది. అలాగే మెగా కుటుంబంలోని హీరోల వేడుకలను కూడా ఘనంగా జరుపుతూ అందరినీ ఆకట్టుకుంటున్నామని అన్నారు.

## సంపాదకీయం

* ప్రతి బడిలో తెలుగు సాహితీ మూర్తుల చిత్రపటాలు ఏర్పాటు చేయాలి.
* అందుకు గురువుల ఆశీస్సులు కావాలి
* ఈ నిరంతర యజ్ఞంలో మీరే ప్రేరణ కావాలి అని ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్నారు. ఇవి ప్రతి పాఠశాలలో, కళాశాలలో సాహితీ మూర్తులను స్మరించుకునే విధానానికి శ్రీకారం చుట్టడం. అది నిరంతరం సాగే యజ్ఞం లాంటిదని, అందులో మీరే ముందుండి నడిపించాలని, విద్యార్థులకు మీ మాటే వేదవాక్కు గా ప్రేరణ కలిగించాలని అన్నారు.

కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్పొరేట్ మాయలో పడి ఆంగ్ల భాష ఒక్కటే గొప్పదన్న అభిప్రాయాన్ని అందరి హృదయాల్లో నాటుకునేటట్లు ప్రచారం జరిగాయి. ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో, తెలుగులో సంభాషిస్తే శిక్షలు అమలు చేసిన సందర్భాలు ఎన్నో చూశాం, చూస్తున్నాం. అది తెలుగు సమాజానికి చేటు కలిగిస్తుందని అన్నారు.

తెలుగు భాషను ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, తెలుగు సంస్కృతిని తెలియజేసే కార్యక్రమాలపట్ల ఆదరణ కరువైందన్నారు. తెలుగు మాటలు లేని చోట తెలుగు భాష ఎలా మన కలుగుతుందో ఆలోచించాలని, విద్యార్థుల్లో తెలుగు సంభాషణను పెంచాలన్నారు. వాడుకలో లేని పదాల సేకరణను ప్రోత్సహించి. తెలుగు భాషపై పట్టు సాధించేలా ప్రభుత్వం సాహితీ మూర్తుల ముఖచిత్ర పటాలను మాత్రమే కాదు వారి పేర్లు సైతం తెలియని స్థితిలో ఉండటం శోచనీయమని అన్నారు. ఎందరోకవి పండితోత్తములు అందరికీ వందనాలు. వారు చూపిన దారిలో నడవడానికి, భాషా సాహిత్యాలను పటిష్ఠం చేయడానికి ప్రతి విద్యార్థి నడుంబిగించాలన్నారు.నా భావాలను వినిపించేందుకు ప్రసారమాధ్యమాలు నాకు చేయూతనివ్వాలని కోరారు. పాఠశాలల్లో స్వచ్ఛమైన తెలుగు భాషను,యాసను ప్రోత్సహించాలని, అలాగే తెలుగు మాటలవాడుకను పెంచడానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. తెలుగు భాషను నేర్పడానికి ప్రతి తెలుగువాడు శ్రమించాలన్నారు. తెలుగు భాషను రాయడం, మాట్లాడడాన్ని ప్రోత్సహించడానికి దాని ప్రాధాన్యత తెలియజేసేలా నిరంతరం చైతన్య పూరితమైన

# వేల విద్యాలయాలు, లక్షల మంది విద్యార్థుల చెంతకు తెలుగు సాహితీమూర్తులు

## – హర్షితప్రచురణల సంస్థ వ్యవస్థాపకుడు సున్నపురాళ్ళ షణ్ముఖ

మీరు చదువుకున్న బడిలోనో లేదా మీరు చదువు నేర్పుతున్న బడిలోనో ముఖ చిత్ర పటాలను ఏర్పాటుచేయమని,అలాఉపాధ్యాయులందరూచేయూతనిస్తే తెలుగు జాతి వైభవాన్ని, తెలుగు భాష గొప్పదనాన్ని చాటిచెప్పిన మహనీయులను ఆదరించి స్మరింపజేయడంలో కృతకృత్యుల్యం కాగలమని ఆకాంక్షించారు.

పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో వారు తమ భాష కోసం,యాస కోసం తమ సాహితీవేత్తలను గౌరవించడం లోనూ, ఆదరించడంలోనూ ప్రభుత్వం కానీ ప్రజలు కానీ చేస్తున్న ప్రయత్నాలు చాలా గొప్పవని, తెలుగు రాష్ట్రాల్లో అలా జరగక పోవడం బాధ కలిగిస్తోందన్నప్రముఖ గాయకులు శ్రీ బాలసుబ్రహ్మణ్యం గారి మాటలు అక్షర సత్యాలు. తెలుగు రాష్ట్రాలలో తెలుగు భాషా సంస్కృతులను కాపాడుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మాతృభాషను బ్రతికించుకోవడం తెలుగు సాహిత్యాన్ని తెలుగు సాహితీ మూర్తులను ఆదరించడం లాంటి ప్రయత్నాలు జరగకపోగా, తెలుగే కదా అని నిర్లక్ష్యం చేస్తుండడం బాధాకరమైన విషయం. మాతృభాష నాశనాన్ని కోరుకోవడం అంటే కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే.

విద్యార్థుల్లో తెలుగు భాషాభిమానాన్ని రేకెత్తించే కార్యక్రమాలు జరగడానికి ప్రతి తెలుగువాడు ప్రయత్నించాలని, తగిన ప్రోత్సాహం అందించాలని అన్నారు. తెలుగు సాహితీ మూర్తులను ఆదరించడంలో మన తర్వాతే ఎవరైనా అని ప్రపంచం నివ్వెరపోయేలా ప్రతి తెలుగువాడు ప్రయత్నించాలని, తగిన సహకారం కోసం





ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు పోటీపరీక్షల్లో తెలుగు భాషకు ప్రాధాన్యత పెరిగేలా తగినన్ని మార్కులు కేటాయించాలని తెలుగు భాషను అభ్యసించడానికి ప్రోత్సహించాలన్నారు.

అదేవిధంగా ఇంటర్మీడియట్లో సంస్కృతభాషను కాక, తెలుగు విషయాన్ని అభ్యసించేలా పాఠ్యప్రణాళికల్లో చేర్చాలి. సంస్కృత వర్ణమాల కూడా నేర్చకుండా, ఇంటర్మీడియట్లో పాఠ్య ప్రణాళికను నిర్దేశించి అమలు చేయడం,అది కేవలం 100 శాతం మార్కులు సాధించి మార్కుల ర్యాంకులను పెంచుకోవడానికే గాని సంస్కృత భాషపై మక్కువతో కాదు. సంస్కృత ప్రశ్నపత్రాల సమాధానాలు తెలుగులో రాసినా, సంస్కృతంలో రాసినా మార్కులు కేటాయించడం అంటే సంస్కృత భాషా అభి వృద్ధికి తూట్లు పొడవటమే నన్న విషయాన్ని గుర్తించాలి. తరువాత స్నాతక విద్యలో తిరిగి తెలుగును అభ్యసించాల్సి ఉంది. మరి ఇది ఎంత మాత్రమూ తెలుగు భాషాభివృద్ధికి దోహదం చేయదు.ఇది తల్లిదండ్రుల కమిటీలు గమనించాల్సి ఉంది.

అడగందేఅమ్మయినాఅన్నంపెట్టదని,పిలవందేఅమ్మయినా పలకదని, తమ మాతృభాష గొప్పతనం తెలియజెప్పమనీ, తెలుగు సాహితీ మూర్తుల చిత్రపటాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయమనీ, దర్శించమని, స్మరించమని మీరైనా అడగండని, విద్యార్థులను ఉద్దేశించి అన్నారు షణ్ముఖ గారు.

కథనాలు ప్రచురించాలని, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలలో స్ఫూర్తిని కలిగించే కార్యక్రమాలు రూపొందించాలన్నారు. మాతృభాష కనుమరుగైపోతే జరగబోయే నష్టాలను ప్రసార మాధ్యమాల ద్వారా నిరంతరం ఉత్తేజపరితమైన, ప్రేరణాత్మక కథనాలు రావాలన్నారు. అక్షరాలు రాయడమే రాకపోతే రాత ఎట్లా మిగులుతుందో, తెలుగు మాటలు మాట్లాడకపోతే తెలుగు సజీవంగా ఎలా ఉండగలుగుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.

» పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో తెలుగుభాషా వినియోగం పెరగాలి.
» మరుగున పడిపోతున్న తెలుగు భాషా పదజాలాన్ని వెలికితీసి భాషాభివృద్ధికి కృషి చేయాలి.
» తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి. తద్వారా తెలుగు భాషాభివృద్ధికి దోహద పడినట్లు అవుతుంది.
» అన్ని పోటీ పరీక్షలలో తెలుగు భారత్వ మార్కులను కేటాయించాలి.
» ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో తెలుగు వినియోగం పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

" తెలుగు సాహితీకాలచక్రాన్ని అనుసరిస్తూ తెలుగు సాహితీ మూర్తులను ప్రతిరోజు స్మరిద్దాం..."

తెలుగు భాషాసాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న హర్షిత ప్రచురణల సంస్థ కు తోడుగా నిలబడదాం.

Ph : 8885818687.



## పోలవరం ముంపు నిర్వాసితులను పునరావాసం కల్పించాకే తరలించాలి :

( మొదటి పేజీ తరువాయి )

కూల్చివేయడం గర్హనీయం. అక్కడి ప్రజలు కూలిన ఇళ్ల మధ్యనే ఉంటున్నారని తెలిసి అధికార యంత్రాంగం విద్యుత్ సరఫరా నిలిపివేయడం దుర్మార్గపు చర్య. ప్రాజెక్ట్ కోసం అన్నీ వదులుకున్నవారి పట్ల ప్రభుత్వం ఇలా వ్యవహరించడం మానవత్వం అనిపించుకోదు. ఈ విధంగా నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేయడంపై తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుతో పార్టీ పక్షాన శ్రీ మనోహర్ గారు మాట్లాడారు. ఆ తరవాత విద్యుత్ పునరుద్ధరించారు.

నామ్ కే వాస్తేగా ఇల్లు ఇస్తామని పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం, నిర్వాసితులకు ఇప్పటి వరకూ ఏ ప్రాంతంలో నిర్మిస్తామనేది చూపలేదు. కంటి తుడుపు కోసం పట్టాలు ఇచ్చి ఊరి నుంచి పంపేస్తే ఆ పేద ప్రజలు ఎక్కడ తలదాచుకోవాలి. నిర్వాసితుల కోసం కాలనీలు నిర్మించి, అక్కడ అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు 18 ఏళ్ళు నిండిన ప్రతి యువకుడినీ, యువతినీ పరిహారం ప్యాకేజీకి అర్హులుగా చేసిన తరవాతే తరలించాలి. కచ్చులూరు, యెనుగులగూడెం నిర్వాసితులలో కొందరికి నిర్మించిన కాలనీల్లోనూ మౌలిక సదుపాయాలు నామ మాత్రంగా లేవని, ఇళ్ల నిర్మాణం కూడా నాసిరకంగా ఉందని నా దృష్టికి చేరింది. నిబంధనల మేరకు అన్ని మౌలిక వసతులను కల్పించి, పరిహారం ప్యాకేజీ పూర్తిగా అందించిన తరవాతే నిర్వాసితులను తరలించాలని నిబంధనలు చెబుతున్నాయి. వాటిని పట్టించుకోకుండా బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారు. శ్రీ జగన్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో పోలవరం ముంపు బాధితులకు రూ.10 లక్షలు ఆర్. అండ్ ఆర్. ప్యాకేజీ ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.6.8 లక్షలే ఇస్తున్నారని చెబుతున్న అక్కడి ప్రజలకు ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు? కటాఫ్ డేట్ వల్ల ముంపు గ్రామాల్లో యువతీ యువకులు పరిహారం ప్యాకేజీకి దూరమైపోయారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సరైన న్యాయం చేయకుండా బలవంతంగా ఖాళీ చేయించడం, ఈ క్రమంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, ప్రజల బాధలను జాతీయ మానవ హక్కుల సంఘం దృష్టికి జనసేన తీసుకువెళ్తుంది. పోలవరం ప్రాజెక్ట్ కోసం త్యాగాలు చేస్తున్నవారికి అండగా నిలుస్తాం. నిర్వాసిత గ్రామాలకు వెళ్లి ముంపు బాధిత ప్రజలకు ధైర్యం చెప్పేలా సాగిన ఈ పర్యటనలో పాల్గొన్న పార్టీ నేతలు శ్రీ కందుల దుర్గేశ్, శ్రీ పితాని బాలకృష్ణ, శ్రీ శెట్టిబత్తుల రాజబాబు, శ్రీ డి.ఎమ్.ఆర్.శేఖర్, శ్రీ తుమ్మల రామస్వామి, శ్రీ చెరుకూరి రామారావు తదితరులకు, ఈ పర్యటనను విజయవంతం చేసిన జన సైనికులకు అభినందనలు అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

## జనసైనికుడుపై దాడి జరిగిన అప్పలరాజు కుటుంబాన్ని పరామర్శించి, కేసు పురోగతి తెలుసుకున్న జనసేన నాయకులు



విశాఖ ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలో మార్చి 13న రాత్రి రాజకీయ కక్షల నేపథ్యంలో వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీ క్రియాశీలకంగా పనిచేస్తున్న అర్జిల్లి అప్పలరాజు వారి కుటుంబ సభ్యులపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. గాయాలపాలైన అర్జిల్లి అప్పలరాజు, బొంది ముత్యాలు, బొంది బంగారమ్మ, కుటుంబ సభ్యులు పరవాడ పోలీస్ స్టేషన్ల కేసు నమోదు చేశారు. కానీ కానీ నేటికీ కేసులో పురోగతి లేకపోవడంతో నేడు ముత్యాలమ్మపాలెంలో పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ గారు మాట్లాడుతూ చట్టం నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరు. వారిని కఠినంగా శిక్షించే అంతవరకు జనసేన కృషి చేస్తుందని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి భరోసా ధైర్యాన్ని ఇచ్చారు. కేసు నిమిత్తం పరవాడ పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు పురోగతి లేకపోవడంతో విచారణ త్వరితగతిన పూర్తి చేసి నేరస్తులను ఎంతటి వారినైనా వెంటనే అరెస్టు చేయాలని అప్పలరాజు కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. అప్పలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో జనసేన నేతలు వన్నంరెడ్డి సతీష్ కుమార్, బుద్ధాపు శ్రీను, ఒబ్బిన శ్రీకాంత్, శివకృష్ణ, సన్యాసిరాజు ఉన్నారు.

## దివ్యాంగులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది : బాపట్ల దివ్యాంగ జనసేన నాయకులు




బాపట్ల ( జనస్వరం ) : బాపట్లలోని జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు గోగణ ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి దివ్యాంగులను గురించి పట్టించుకోని ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం దివ్యాంగుల కు మోటార్ వాహనాలు ఇస్తామని చెబుతున్నది. దీనితోపాటు దివ్యాంగులలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్ కల్పించు ఈ ప్రభుత్వం దివ్యాంగులను విభజించి పాలించు నినాదాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల అందరికీ చదువుతో సంబంధం లేకుండా దివ్యాంగుల పర్సంటేజ్ 60 శాతం పరిణతితో దివ్యాంగుల అందరికీ మోటార్ వాహనాలు ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కార్యకర్తలు కొట్టే కోటేశ్వరరావు, పాత్రో బాలసుందర్, షేక్ సుభాని, దేవి రెడ్డి శ్రీనివాసరావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యపురి గ్రామంలో ఇళ్ళు లేని వీర మహిళ అనంతలక్ష్మికి ఇంటి మరమ్మత్తుల కోసం కువైట్ జనసైనికుల ఆర్థిక సహాయం




భీమవరం ( జనస్వరం ) : భీమవరం నియోజకవర్గంమత్స్యపురిపంచాయితీలోజనసేన మద్దతుతో వార్డ్ మెంబర్ గా గెలిచిన అనంతలక్ష్మి అనే మహిళకు వుండటానికి ఇళ్ళు లేని కారణంగా ఆమె ఇంటి నిర్మాణం కోసం జనసేన పార్టీ కువైట్ 40వేల రూపాయలు ఆర్థిక సాయం అందివ్వడం జరిగింది. కువైట్ జనసైనికులు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను అర్థం చేసుకొని పూరీ గుడిసెలో ఉండే మహిళా ఈరోజు ఆ గ్రామానికి వార్డు మెంబర్ గా గెలిచిందంటే మార్పు మొదలయిందని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా మార్పుకు మరింత శ్రమిస్తామని అన్నారు. మేము విదేశాల్లో ఉన్నా మా వంతు పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటామని అన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నారు.

## తెట్టంగి గ్రామ హైస్కూల్ లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు గారు



శ్రీకాకుళం ( జనస్వరం ) : పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం తెట్టంగి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి విగ్రహావిష్కరణను పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు గారు ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ స్కూల్ లో జాతీయ నాయకుల విగ్రహాలు పెట్టడం ఆనందదాయకం అని అన్నారు. ఇలా పెట్టడం వల్ల విద్యార్థుల్లో చైతన్యం వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో PMC చైర్మన్ అప్పలనాయుడు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు వీరఘట్టం మండల జనసేన నాయకులు గర్భపు నరేంద్ర బొత్స సాయికుమార్, జానీ, యోగి త్రినాథరావు, భానుప్రసాద్, మరియు కార్యకర్తలు జనసైనికులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలపై పోరాడుతున్న జనసేన నాయకులు



చిత్తూరు ( జనస్వరం ) : జనావాసాలకు దూరంగా ఉన్న గిరిజన గ్రామాల సమస్యలపై జనసేన శ్రేణులు దృష్టి సారించాయి. ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడ సమస్యలపై అధ్యయనం చేసి గిరిపుత్రుల తరపున పోరాడేందుకు జనసైనికులు సిద్ధమవుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని భరద్వాజ గిరిజన గ్రామంలో గురువారం స్థానిక జనసేన నాయకులు శ్రీ అంజూరు చక్రధర్ ఆధ్వర్యంలో ఓ బృందం పర్యటించింది. 150 గడప కలిగిన ఆ గ్రామానికి మూడు దశాబ్దాల చరిత్ర ఉంది. గ్రామాన్ని ప్రభుత్వం, పాలకులు గుర్తించినప్పటికీ అక్కడ ప్రజల అవసరాలను మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. కేవలం ఎన్నికల సందర్భంలో మాత్రమే నాయకులు కనబడుతారన్నది ఆ గ్రామస్థుల మాట. అలాంటి పరిస్థితుల్లో మీ సమస్యల పరిష్కారానికి తోడుంటాం అంటూ ముందుకు వచ్చిన జనసైనికుల ఎదుట వారి సమస్యలు ఏకరువు పెట్టారు. తాగేందుకు గుక్కెడు నీళ్లు ఇప్పిస్తే చాలు అంటూ మొరపెట్టుకున్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని గిరిజనుల పరిస్థితి చూసి జనసైనికులు చలించిపోయారు. కనీస సౌకర్యాల కల్పన కోసం వారి తరఫున ప్రభుత్వంతో పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సుమారు 100 మంది దళిత యువకులు జనసేన పార్టీ సభ్యులుగా చేరారు.



న్యూస్ ( జనస్వరం ) : రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని గోపాలపురం నియోజకవర్గం దూబచర్ల గ్రామంలో రాజ మహేంద్రవరం పార్లమెంట్ ఇంఛార్జ్, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కందుల దుర్గేష్ గారి ఆధ్వర్యంలో సుమారు 100 మంది దళిత యువకులు జనసేన పార్టీ సభ్యులుగా చేరారు. కండువా వేసి ఆహ్వానించారు.

## పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి పార్టీ సెక్రటరీ శ్రీ శివశంకర్ గారి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన ఆదివాసీ యువత



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ జిల్లా అరకు నియోజకర్గం గిరిజన ప్రాంతంలో పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ గారి సమక్షంలోఆదివాసీ యువత పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఇంచార్జ్ వంపూరు గంగులయ్యగారి ఆధ్వర్యంలో జరిగింది. రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికల్లో ఊహించిన దాని కంటే మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా విజయకేతనం ఎగురవేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా Dr బొడ్డేపల్లి రఘు గారు జనసేన నాయకులు పీలా రామకృష్ణ, వన్నెంరెడ్డి సతీష్ కుమార్, అరకు నియోజకర్గ స్థాయిలో ఉన్న నాయకులు లక్ష్మన్, చిరంజీవి, శ్రీరామ్,బాబురావు, ఆనంద్, రాందాస్, కొండబాబు, మురళి, మంగబాబు, ప్రవీణ్, నవీన్, జవహర్, సాయిబాబు, కోటేశ్వరరావు, రాజ బాబు, సుధీర్, వినయ్ కుమార్ పాడేరు నియోజకర్గ వీరమహిళలు పద్మ గారు, మాలతి, కమల్ హాసన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి గారు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్న నియోజకవర్గ జనసేన నాయకులు



గుంటూరు ( జనస్వరం ) : బాపట్ల మున్సిపాలిటీ 34 వార్డులను ఏకగ్రీవం వైసిపి పార్టీకి చేసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి బహుమతిగా ఇచ్చి బాపట్ల పట్టణం మరియు నియోజవర్గం అభివృద్ధికి తోడ్పడాలని గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి, బాపట్ల ఎమ్మెల్యే గారైన కోన రఘుపతి గారు పత్రికా ముఖంగా కోరడమైనది. ఈ వ్యాఖ్యలను బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఖండిస్తుందని జనసేన నాయకులు అన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ బద్ధంగా ఓటు హక్కు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ప్రజలను తమ అబద్ధాలతో మభ్యపెడుతూ ప్రజాస్వామ్యాన్ని హరించే దిశగా ఈ ప్రభుత్వము & ప్రజా ప్రతినిధులు ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం వారి యొక్క విలువలు అర్థమవుతుంది. 2019 ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గం నుంచి గెలిపిస్తే బాపట్ల కు జిల్లా తెస్తాం అని వాగ్దానం చేసిన కోన రఘుపతి గారిని వైసీపీ పార్టీ తరుపున గెలిపించి బాపట్ల నియోజకవర్గ ఓటర్లు జగన్ రెడ్డి గారికి బహుమతిగా ఇచ్చారు. ఇప్పుడు బాపట్ల మున్సిపాలిటీ ని ఏకగ్రీవంగా వైసిపి పార్టీకి బహుమతిగా ఇస్తే బాపట్ల ని జిల్లా గాను మరియు జిల్లా కేంద్రంగానూ తీసుకొస్తామని మాటల గారడీతో రఘుపతి గారు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రానున్న మున్సిపల్ ఎన్నికలకి 34 వార్డులలో జనసేన అభ్యర్థుల పోటీ తథ్యం అని అన్నారు. సగం పైన సీట్లు గెలుపు తథ్యం. ఇది మా మాట కాదు ప్రజల మాట వారి తీర్పు అనూహ్యంగా ఉండబోతుందని తెలుసుకున్న పాలకపక్షం ఏకగ్రీవల కోసం వెంపర్లాడుతున్నది. మీరు ఎన్ని చేసిన మా జనసేన గెలుపు తో సమానం చెబుతుందని ధైర్యంగా చెప్పగలం. బాపట్ల పురపాలక సంఘం ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్న పట్టించుకోకుండా బాపట్ల నియజకవర్గని మీరు అభివృద్ధి పదంలో నడిపిస్తున్న అనటం హాస్యాస్పదంగా ఉందని బాపట్ల జనసేన నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నామన వెంకట శివన్నారాయణ గారు, ఆరమళ్ళ సుజిత్ గారు, ఉసా ప్రసాద్ గారు, కొత్ర మణికంఠ గారు, జనసేన పార్టీ దివ్యాంగుడు జనసైనికుడు గోగన ఆదిశేషు గారు, మరియు జనసైనికులు పర్వతరెడ్డి ఎలమంద గారు, సొంబ రాజశేఖర్ గారు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి - శ్రీ నాదెండ్ల మనోహర్ గారు...



న్యూస్ (జనస్వరం) : నూతన ఇసుక విధానంపై ప్రభుత్వ స్పందన హాస్యాస్పదంగా ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని ఉపయోగించుకుని మీడియా సమావేశం పెట్టడం సమంజసం కాదనీ, ఇసుక తవ్వకాలను ప్రయివేటుపరం చేయడంపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాలను ప్రయివేటుపరం చేసిన అంశంలో ప్రభుత్వ ప్రకటనలపై రాజమండ్రిలో మంగళవారం స్పందించారు. శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ "151 మంది ఎమ్మెల్యేలు, వారి నియోజకవర్గాల్లో ఉన్న రీచులు అన్నింటిని ప్రయివేటు పరం చేసి ముఖ్యమంత్రి కంపెనీతో నేరుగా చేసుకున్న చీకటి ఒప్పందం ఏంటో అందరికీ తెలియాలి. అది ప్రజలకే కాదు వైసీపీ శాసన సభ్యులకు కూడా తెలియాలి. ఇసుక జేపీ పవర్ వెంచర్స్ కి కట్టబెట్టిన క్రమంలో పారదర్శకంగా జరిగిన ప్రక్రియ ఏంటి? దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. నూతన ఇసుక విధానంపై కేబినెట్ లో తీర్మానం జరిగినప్పుడు చెప్పిందేంటి? కేంద్ర ప్రభుత్వం సంస్థ ద్వారా ఇసుక సరఫరా చేయబోతున్నామని ప్రకటించారు. మరి ఇప్పుడు దాన్ని ఎందుకు ఒక ప్రయివేటు సంస్థకు అప్పగించారు. ఇదేంటని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారి ప్రయివేటు సంస్థ తరఫున మాట్లాడుతున్నారు. ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్నారా? సదరు కంపెనీకి వచ్చే లాభనష్టాల గురించి ఆయన బాధపడిపోతున్నారేంటి? దీని వల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం జరుగుతోంది? నిన్న తూర్పు గోదావరి జిల్లాలో జట్టు కూలీలతో మాట్లాడాం. ఇసుక విధానం వల్ల కనీసం 10 వేలమంది నష్టపోతున్నామని వారు చెబుతున్నారు. ఇది యంత్రాలను ఉపయోగించుకుని విచ్చలవిడిగా ఇసుక తవ్వేసుకుని, ప్రభుత్వంలో ఉన్న ఇద్దరు ముగ్గురు పెద్దలకు డబ్బులు ముట్టే విధంగా ఒక స్కామ్ కు రూపకల్పన చేశారు. ఇది చాలా అన్యాయం. రాష్ట్ర ప్రజానీకానికి మీరు క్షమాపణ చెప్పాలి. ఈ పాలసీని రద్దు చేయాలి. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, 151 మంది ఎమ్మెల్యేలు, ఒక ముఖ్యమంత్రి ఇంత మంది పర్యవేక్షణలో మూడు సార్లు కొత్త విధానాన్ని తీసుకువచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు ఏ విధంగా సామాన్యుడి దగ్గరకు వెయ్యి రూపాయలకు ట్రాక్టర్ ఇసుక చేరవేస్తారు? ఇల్లు కట్టుకోవాలన్నా, భవన నిర్మాణం జరగాలన్నా ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలి. ఇసుక అనేది మీరు తయారు చేసిన వస్తువు కాదు. ఇది ప్రకృతి సంపద, మనందరి ఆస్తి దాన్ని ప్రభుత్వం గౌరవించాలి" అని అన్నారు.

## ప్రమాదవశాత్తూ మరణించిన జనసైనికుడు కుటుంబానికి రూ. 1,70,000 ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : తూర్పు గోదావరి అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో కువైట్ లో ప్రమాదవశాత్తు చనిపోయిన గెద్దాడ ఏసు బాబు గారి కుటుంబ సభ్యులకి " జనం కోసం మన జనసేన " సభ్యులు యర్రంశెట్టి శెట్టి బాబి గారి యూత్ సభ్యులు మరియు గోదావరి రెస్టారెంట్ అధినేత ఆది మూలం హరి ప్రసాద్ గారు సభ్యులు మరియు నక్క సత్యనారాయణ (ఫ్రెండ్స్), గన్నవరం పాటి బాబురావు గారు (ఫ్రెండ్స్), చింతపల్లి గెద్దాడ ఏసుబాబు గారి కుటుంబానికి లక్షా 70 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించారు. ముఖ్య అతిథులు యాళ్ల దొరబాబు గారు, శెట్టిబత్తుల రాజబాబు గారు ఆర్ టి ఎస్ ప్రసాద్ గారు, విప్పర్ల నాగగూరు, రావూరి నాగ బాబుగారు, అడబాల తాతబాబు గారు మరియు జనసైనికులు, జనసేన నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గారికి వార్డు సమస్యలపై శ్రీమతి అద్దేపల్లి సౌజన్య గారు



విశాఖ ( జనస్వరం ) : నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర అధ్యక్షతన నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ గారి సమక్షంలో జనసేన పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి అద్దేపల్లి సౌజన్య గారు వార్డులో ఉన్నటువంటి సమస్యలు వివరించుటకు మర్యాదపూర్వకంగా మున్సిపాలిటీ కమిషనర్ గారిని కలిసి సమస్యలపై వివరించారు. వార్డులో సమస్యలపై ప్రజలను ఇబ్బంది కలగకుండా వెంటనే పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నం చేయమని డ్రైనేజీ సమస్య మరియు కొన్నిచోట్ల త్రాగునీటి పైప్ లైన్ మురుగునీటి కాలువలు కలసి ఉండడం వల్ల ఇబ్బంది ఉందన్నారు. అంతేకాకుండా డ్రైనేజీ సమస్య వల్ల ఎక్కడెక్కడ నీరు నిలిచిపోయి దోమలు విపరీతంగా వృద్ధి చెంది ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఎప్పటికప్పుడు డ్రైనేజీ శుభ్రం చేసి మంచినీటి సౌకర్యం ప్రజలకు సమృద్ధిగా అందేలా ప్రయత్నం చేయాలని కోరారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### వాలంటీర్ల బెదిరింపులు లేకపోతే స్థానిక ఎన్నికల్లో ఫలితం వేరేలా ఉండేది - శ్రీ నాదెండ్ల మనోహర్ గారు...

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు, వాలంటీర్ వ్యవస్థ బెదిరింపులు వల్లే వైసీపీ గెలిచింది కానీ, నిజాయతీగా ఎన్నికల్లో పోరాడి ఉండుంటే రిజల్ట్ వేరేలా ఉండేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లాలని వైసీపీని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తే... 151 మంది ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని తిరోగమనంలో తీసుకెళ్తున్నారని అన్నారు. ఏడాదిన్నర కాలంలో ఒక్క పెట్టుబడిగానీ, ఒక్క కంపెనీగానీ, యువతకు ఒక్క ఉద్యోగం కానీ రాలేదన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలో రూ. లక్షా ఎనభై వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం అప్పు చేసిందని, ఎవరి కోసం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం రాజోలు నియోజకవర్గం మలికిపురంలో జనసేన పార్టీ బహిరంగ సభ నిర్వహించారు. జనసైనికులు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు.



ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రాష్ట్రంలో కులాలను విభజించింది, కులాల గురించి మొట్టమొదట మాట్లాడింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారే. బీసీలకు 56 కార్పొరేషన్లు పెట్టి వాళ్లను విభజించారు. కాపులకు రిజర్వేషన్ ఇచ్చేదే లేదని ఉభయగోదావరి జిల్లాల పర్యటనలో కులాల గురించి మాట్లాడారు. అగ్రవర్ణాల్లో చాలా పేదరికం ఉంది. దానిని ఎవరూ గుర్తించడం లేదు. నిజంగా జగన్మోహన్ రెడ్డి గారికి చిత్తశుద్ధి ఉంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలి. వైఎస్ కుటుంబంలా... అగ్రవర్ణాల్లో అందరూ ధనవంతులే అయి ఉండరు. ఈడబ్ల్యూఎస్ ఎలా అమలు చేయాలో తెలియకపోతే పక్కన ఉన్న తెలంగాణా రాష్ట్రాన్ని చూసి నేర్చుకోండి. తెలంగాణ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ ఎలా అమలు చేస్తుందో. అలాగే 30 శాతం పీఆర్సీ కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మీరు ఎందుకు ప్రకటించలేదు? ఉద్యోగులకు భరోసా ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. దీనిపై సమాధానం చెప్పాలి. ఎన్నికలు ప్రచారంలో ఒక మాట, గెలిచాక ఒక మాట మాట్లాడకూడదు.

రాజోలు నియోజకవర్గం శాసనసభ్యుడికి సమస్య వస్తే శ్రీ పవన్ కళ్యాణ్ గారు డీజీపీ గారికి ఫోన్ చేసి అరెస్టును ఆపించారు. ఇదే శాసనసభ్యుడు ఈ రోజు ఇదే పోలీస్ వ్యవస్థను మనపైన ఉపయోగిస్తున్నారంటే ఎంతో బాధ కలిగిస్తోంది. ఎప్పుడైతే శాసనసభ్యుడు మన పార్టీ నుంచి వేరే పార్టీకి వెళ్లిపోయారో ఆ పార్టీ ఆయన్ను ఆదరించినట్లు, గౌరవించినట్లు మాకైతే ఎక్కడ కనిపించలేదు. నిజంగా అభివృద్ధి కోసమే పార్టీ మారితే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు సీసీ రోడ్లు, రక్షిత మంచినీటిని అందించారా? అర్హులైన అందరికి ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు ఇప్పించారా? ఇవేవి జరగనప్పుడు ఎందుకు పార్టీ మారారు? ప్రజలకు ఏ విధంగా న్యాయం జరిగిందో చెప్పాలి. రక్షిత మంచినీటి కోసం ధర్నా చేయాల్సిన పరిస్థితి ఈ నియోజకవర్గంలో నెలకొంది. మీరు నిజంగా నీతికి, నిజాయతీకి కట్టుబడి ఉంటే గుడిమెళ్ళంక రక్షిత మంచి పథకాన్ని పూర్తి చేసి ప్రజలకు నీరందించండి. లేకపోతే ఆ కార్యక్రమాన్ని జనసేన పార్టీయే పూర్తి చేసే విధంగా మా వంతు కృషి చేస్తాం. ఈ రోజు బహిరంగంగా రాపాక గారికి చెబుతున్నాను.. మీరంటే శ్రీ పవన్ కళ్యాణ్ గారికి గౌరవం, నమ్మకం. కిందస్థాయి నుంచి కష్టపడి పైకొచ్చారు. మీ గౌరవాన్ని మీరు నిలబెట్టుకోండి. అలాగే మిమ్మల్ని గెలిపించిన జనసైనికుల గౌరవాన్ని నిలబెట్టండి. వాళ్ళు కోరుకున్నట్లు జనసేన పార్టీ తరపున పని చేయండి. ఈ సభ వేదిక నుంచి మమ్మల్ని మరొక్కసారి మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను.

రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. రోజు రోజుకి రాష్ట్రాన్ని దిగజారుస్తున్నారు. నిన్న మళ్లీ కొత్త ఇసుక విధానం ప్రకటించారు. ఎన్నిసార్లు ప్రకటిస్తారో వారికే అర్థం కావడం లేదు. ఇంతకు ముందు ఫోన్ చేస్తే చాలు ఇసుక మీ ఇంటికే వస్తుందని ప్రచారం చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఇచ్చారు. ఎంతమంది ప్రయత్నించినా ఒక్కరికి కూడా ఇసుక బుక్ కాలేదు. అంతా మోసం. గతంలో వెయ్యి రూపాయలకు దొరికే ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు రూ. 4వేలు అయ్యింది. సామాన్యుడు ఎలా బతకాలి? ఇల్లు ఎలా కట్టుకోవాలి? నిర్మాణ రంగం ఎలా నిలబడుతుంది? దేనికోసం ఈ దగా? ఇంకెత సంపాదిస్తారు? ప్రజల కోసం నిజాయతీగా నిలబడి సేవ చేయండి. దయచేసి మోసం చేయకండి. వాలంటీర్లకు కూడా మేము ఒకటే చెబుతున్నాం. సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని ఇంటింటికి వెళ్లి భయపెట్టించకండి. మీ పథకాల ద్వారా ఓట్లు పడతాయి అనుకుంటే పొరపాటే. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను, ప్రజా వ్యతిరేకతను జగన్మోహన్ రెడ్డి గారికి తెలియజేయండి. లేకపోతే ఆయనను మోసం చేసినవాళ్లవుతారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార పక్షాన్ని బలపరిచే వాళ్లు కొందరు ఉంటే... ప్రతిపక్షాలకు అండగా నిలబడే వారు అంతే మంది ఉంటారు. ప్రతిపక్షంలో ఉన్న వారు కూడా కోరుకునేది రాష్ట్రానికి మేలు చేయమని, బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాట వేయమనే, దానిని విస్మరిస్తే 151 మందిని తిరస్కరించే రోజు దగ్గరలోనే ఉంటుంది.

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అన్ని ఏకగ్రీవాలు చేయాలని ముఖ్యమంత్రి, మంత్రులు చూశారు. నామినేషన్లు వేసిన వారిని బెదిరించి విత్‌డ్రా చేయించారు. కానీ శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపుతో ఎప్పుడు రోడ్లు మీదకు రానీ మహిళలు కూడా ఇవాళ బయటకు వచ్చి నామినేషన్లు వేశారు. ఎన్నికల ప్రక్రియలో ధైర్యంగా నిలబడి పోరాడారు. ఇంటింటికి తిరిగారు. మీరు మాకు ఓటు వేస్తే నిజాయతీగా మీ కోసం పనిచేస్తామని చెప్పారు. ఇవాళ పార్టీ నుంచి బీసీ, ఎస్సీ, మహిళలు ఇలా ఎంతో మంది గెలిచారు. కేవలం రూ. 15 వేలు ఖర్చు చేసి సర్పంచు అయిన వాళ్లు కూడా ఉన్నారు. నిజాయతీగా పనిచేసే ఎందరో వ్యక్తులు ఇవాళ గెలిచారు. రాజకీయ లబ్ధి కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు కులాలను ఏనాడు వాడుకోలేదు. సామాన్యుడికి ఒక వేదిక కల్పించాలని జనసేన పార్టీ స్థాపించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు. అన్ని కులాలకు చెందిన వ్యక్తి. అయితే ఆయన ఒక కులంలో పుట్టారు. ఆ సామాజిక వర్గం పార్టీ కోసం క్షేత్రస్థాయిలో జెండా మోసింది. ఈ రోజు ఇంతమంది ఇతర కులాల వ్యక్తులు సర్పంచులుగా, ఉప సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా గెలిచాలరంటే దాని వెనుక వాళ్లకష్టం ఉంది. పార్టీని ఇన్నాళ్లు మోసింది వాళ్లే. వాళ్లను కచ్చితంగా గౌరవిస్తాం, ఆదరిస్తాం.

నివర్ తుపాన్ వల్ల నష్టపోయిన 5 జిల్లాల రైతులను శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరామర్శించారు. వారి కష్టాలను దగ్గరనుంచి చూసి చలించిపోయారు. కష్టాల నుంచి రైతులు గట్టెక్కాలంటే తక్షణ ఆర్థిక సాయం కింద రూ. 30 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆ రోజు డిమాండ్ చేశారు. అన్ని ప్రాంతాల్లో జనసేన నాయకులు దీక్ష శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలబడ్డారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదు. రైతు భరోసా పథకం మూడో విడత కింద కేంద్రం నుంచి వచ్చే నిధులు విదిల్చి ప్రభుత్వ పెద్దలు చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా, రైతులకు అండగా ఉండేందుకు శాసనసభ సమావేశాల మొదటి రోజు ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి జనసేన పిలుపునిచ్చింది. జనసేన నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా యువత ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. కొన్ని విషయాలపై బీజేపీ అధినాయకత్వంతో మాట్లాడి, అవసరమైతే ఒత్తిడి తెచ్చైనా రాష్ట్రానికి మేలు చేసే విధంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు పనిచేస్తారు తప్ప కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు, ఎవరినో మభ్య పెట్టడానికి ఆయన పనిచేయరు. స్థానిక ఎన్నికల నుంచి పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో 6 శాతం ఓట్లు వస్తే, పంచాయతీ ఎన్నికల్లో 27 శాతం వచ్చింది. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 14 శాతం ఓటు బ్యాంకు వచ్చింది.

క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం మొదలు పెట్టి కేవలం మూడు నెల్లోనే లక్ష సభ్యత్వాలు పూర్తి చేశాం. మొదటి విడతలో అగ్రస్థానంలో నిలబడింది రాజోలు నియోజకవర్గం. వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. జనసైనికుల్లో భరోసా నింపడానికి, వారి రాజకీయ భవిష్యత్తుకు తోడ్పాటు అందించడానికి ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఉపయోగపడుతుంది. యువకులు బైక్ ర్యాలీల్లో పాల్గొంటారు వారి కోసం ఏదైనా బీమా పాలసీ తీసుకురావాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎప్పటి నుంచో కృషి చేస్తున్నారు. ఈ రోజున దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా రూ. 5 లక్షల ప్రమాద బీమా తీసుకొచ్చారు. ప్రమాదం జరిగితే అప్పటికప్పుడు రూ 50 వేలు అందేలా కార్యక్రమాన్ని రూపకల్పన చేశార"ని అన్నారు. ఈ వేదిక నుంచి రాజోలు నియోజకవర్గ పరిధిలో జనసేన మద్దతుతో గెలిచిన సర్పంచులను శ్రీ మనోహర్ గారు సత్కరించారు పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు ప్రక్రియ చేపట్టిన నేతలకు కిట్లు అందజేశారు. ఈ సమావేశంలో పార్టీ పి.ఏ.సి. సభ్యులు శ్రీ కందుల దుర్గేష్, శ్రీ పితాని బాలకృష్ణ, పార్టీ నేతలు శ్రీ శెట్టిబత్తుల రాజబాబు, శ్రీ మేడా గురుదత్ ప్రసాద్, శ్రీ డి.ఎం.ఆర్. శేఖర్, శ్రీ బండారు శ్రీనివాస్, శ్రీ మరెడ్డి శ్రీనివాస్, శ్రీ తుమ్మల రామస్వామి, శ్రీ వాసిరెడ్డి శివ, నియోజకవర్గం నేతలు శ్రీ పెదకాపు, శ్రీ పినిశెట్టి బుజ్జి, శ్రీ బాలాజీ, శ్రీ తాడి మోహన్, శ్రీ గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, శ్రీ బోణం సాయి, శ్రీ లింగోలు చిన్నబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనిక్ పంచ్

**శ్రీనివాస్ కుసుమపూడి** ( జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి )

» ప్రైవేటు వారి నిర్వహణలో ఉండే 'మద్యం' ప్రభుత్వం చేతుల్లోకి... ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన 'ఇసుక' ప్రైవేటు వారి చేతులకి....

» గత ఏడాది ఫిబ్రవరి 5న రేషన్ బియ్యం సరఫరాకి 'సంచులు' నిమిత్తం రూ. 750 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టుగా వార్తలు వచ్చాయి.

### నవతరానికి యుద్ధ కళలు... సాహస క్రీడల్లో నైపుణ్యాలు అవసరం - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

యువతకు దేహ దారుఢ్యంతోపాటు మానసిక బలం చేకూరేందుకు యుద్ధ కళలు, సాహస క్రీడల్లో నైపుణ్యాలు దోహదం చేస్తాయి... వీటిని నేర్చుకోవడం ఎంతైనా అవసరమని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. మన దేశంలోనూ పలు సంప్రదాయ యుద్ధ కళలు ఉన్నాయి... వాటితోపాటు పలు ఆసియా దేశాల మార్షల్ ఆర్ట్స్ కూడా ప్రాచుర్యంలో ఉన్నాయన్నారు. చిన్నప్పటి నుంచీ బాలబాలికలకు నేర్పిస్తే ఆత్మ రక్షణ విద్యగాను, మనోస్థైర్యం ఇచ్చే మార్గంగాను ఇవి ఉపయోగపడతాయి అన్నారు.



నెల్లూరుకు చెందిన మార్షల్ ఆర్ట్స్ శిక్షకులు, పలు గిన్నిస్ బుక్ రికార్డులు పొందిన శ్రీ ప్రభాకర్ రెడ్డి గారిని శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సత్కరించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు నెలకొల్పిన ట్రస్ట్ 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' ద్వారా రూ.లక్ష చెక్ అందచేశారు.

( మిగతా వెబ్సైట్ లో చదవగలరు. )

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను సన్మానించిన భీమిలి ఇంచార్జ్ సందీప్ పంచకర్ల గారు



భీమిలి ( జనస్వరం ) : మొన్న జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో భీమిలి నుండి పోటీ చేసిన GVMC అభ్యర్థుల్ని కలసి వారు చేసిన పోరాటాన్ని అభినందించి, గెలుపు ఓటములకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి జనసేన పార్టీతో పాతికేళ్ల ప్రస్థానం గురించి చెప్పి వారికి చిరు సత్కారం చేసిన భీమిలి ఇంఛార్జ్ సందీప్ పంచకర్ల గారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యర్థుల ఒత్తిళ్లకు బెదరక బరిలో నిలవడమే మన మొదటి విజయం అని అన్నారు. ప్రస్తుతం రాజకీయం అంటే కోట్లు ఖర్చు చేసి ఆ తరువాత ప్రజల నుంచి వసూలు చేయడమే పరమావధిగా అయిపోయింది. అందుకే జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు జీరో బడ్జెట్ పాలిటిక్స్ తో రాజకీయాల్లోకి అడుగు పెట్టారన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ యువతకు అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. కోట్లు ఖర్చు చేసి గెలవడం కన్నా, నిజాయితీ, విలువలతో కూడిన ఓటమి మాకు ఆనందదాయకమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కువైట్ మరియు ప్రేమ నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు మరియు గుండె పరీక్షలు



విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన పార్టీ కువైట్ మరియు ప్రేమ నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు వందలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు మరియు గుండె వైద్య పరీక్షలు KIMS Icons వైద్య సిబ్బందిచే గాజువాకలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాజువాక ఇంచార్జ్ శ్రీ కోన తాతారావు గారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఓడినా, గెలిచినా ప్రజల్లో నిరంతరం సేవలు అందిస్తూ ఉంటుంది అన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉండేందుకు జనసేన పార్టీ ముందుంటుందని అన్నారు. ఈరోజు విశాఖ ప్రజలకోసం కంటి ఆపరేషన్లు మరియు గుండె పరీక్షలు జనసేన పార్టీ కువైట్ మరియు ప్రేమ నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ అంజూరి దీపక్, శ్రీ కొన చిన్న అప్పారావు, KIMS Icons యాజమాన్యం మరియు KIMS Icons వైద్య సిబ్బంది, జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణంలో హోలీ పండుగను నిషేధించాలి : జనసేన నాయకులు రాహుల్ సాగర్



ఎమ్మిగనూరు ( జనస్వరం ) : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణ మెగా ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షుడు, జనసేన నాయకులు రాహుల్ సాగర్ మార్చి 28, 29 రాబోతున్న హోలీ పండగను ఎమ్మిగనూరు పట్టణంలో నందు నిషేధించాలని మెగా ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ కోరారు. ఈ సందర్భంగా రాహుల్ సాగర్ మాట్లాడుతూ రోజు రోజుకు కరోనా వ్యాప్తి చెందుతున్న ఈ తరుణంలో ఎలాంటి భౌతిక దూరం లేకుండా గుంపులో ఆడే హోలీ పండగ వల్ల కరోనా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజల ఆరోగ్య దృష్ట్యా అధికారులు ఈ సంవత్సరం జరిగే హోలీ పండుగను ఎమ్మిగనూరు పట్టణంలో నిషేధించాలని ఆయన కోరారు. హోలీ పండుగను బహిరంగంగా జరుపుకోవడం వల్ల కరోనా మరింత ఉద్ధృతం అయ్యే ప్రమాదం ఉందన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన బాధితులను పరామర్శించిన పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు



పిఠాపురం ( జనస్వరం ) : పిఠాపురం మండలం పి.దొంతమూరు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన బండి వెంకట రమణ గారి ఇల్లును పరిశీలించి వారికి మనో ధైర్యం చెప్పిన పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు. ఆ కుటుంబానికి తక్షణమే సాయం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. అగ్ని బాధితులకు పరామర్శించి, కొంత డబ్బును అందజేసి, ఎప్పుడు కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆమె మాట్లాడుతూ అలాగే ప్రతీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేసారు. ప్రభుత్వం ఇలా రోడ్డున పడిన బాధితులను తక్షణమే సహాయ కార్యక్రమాలు అందించి, ఇల్లు కట్టించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండి ఏసుబాబు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.


జన స్వరం
అక్షరమే ఆయుధం
www.Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl


## కోవిడ్ వారియర్స్ ను ప్రభుత్వం ఆదుకోవాలి



శ్రీకాకుళం (జనస్వరం) : కోవిడ్ వారియర్స్‌గా కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వం తమను తొలిగించి వీధిన పడేశారని కోవిడ్ వారియర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయాలని కోరుతూ శ్రీకాకుళం వసగాడ సూర్యనారాయణ మిల్లు జంక్షన్ వద్ద కోవిడ్ వారియర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అమర్ మాట్లాడుతూ తమకు ఔట్ సోర్సింగ్ విధానాలోనైనా ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ, ఎన్నిసార్లు నిరసనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు... ప్రాణాలకు తెగించి ఉద్యోగాలు చేస్తే ఉద్యోగ భద్రత లేకుండా తొలిగించడమే న్యాయమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం త్వరగా స్పందించి న్యాయం చేయకుంటే ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. నిరసనకు సీటు నాయకులు తిరుపతిరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ వారియర్స్‌ను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. క్లిష్టపరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి విధులు, నిర్వర్తిస్తే... వారికి ఇదేనా బహుమానం అని ప్రశ్నించారు. కోవిడ్ వారియర్స్ విధుల్లోకి తీసుకోవాలి. విలేజ్ క్లినిక్‌లలో, జిల్లా ఆసుపత్రుల్లో కోవిడ్ వారియర్స్ని నియమించాలని, మెడికల్ కాలేజీలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లానాయకులు చావర వెంకటరమణ, ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యు. గంధర్, వై. తిరుపతిరావు, ఎం.ఎన్వోలు ఎమ్‌వోలు, సురేంద్ర, అనిల్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.


ఇపుడు జనస్వరం న్యూస్ ఆండ్రాయిడ్ ఆప్ ప్లే స్టోర్ నందు లభించును. మీరు సెర్చ్ లో " janaswaram news " అని టైప్ చేస్తే మీకు అక్కడ కనిపిస్తుంది. డౌన్లోడ్ చేసుకొని నిరంతరాయంగా వార్తా సమాచారాన్ని చదవండి.